ChimataMusic.com

# చిగురాకులలో ఒక చిలకమ్మా.. నీ చెంతను వాలింది!!

**చిత్రం: జీవితరథం (1981)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: రాజశ్రీ**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

చిగురాకులలో.. ఒక చిలకమ్మా..
చిగురాకులలో.. ఒక చిలకమ్మా..
నీ చెంతను వాలింది.. గిలిగింతలు కోరింది..

ఆశలే తెలుసుకో.. మనసులో నిలుపుకో!!
ఆశలే తెలుసుకో.. మనసులో నిలుపుకో!!

చిగురాకులలో ఒక చిలకమ్మా..

**చరణం 1:**

పొద్దుపొడుపు తోటలో ముద్దబంతి పూసింది..
మూగకళ్ళ ఊసులో ముచ్చటంత దాచింది..
పొద్దుపొడుపు తోటలో ముద్దబంతి పూసింది..
మూగకళ్ళ ఊసులో ముచ్చటంత దాచింది..

రేకురేకులో నీ పేరే రాసిపెట్టుకున్నది..
లేకలేక నీ గుండెల్లో గూడుకట్టుకున్నది..
అందుకో అన్నది.. అందుకే ఉన్నది..
అందుకో అన్నది.. అందుకే ఉన్నది॥

చిగురాకులలో ఒక చిలకమ్మా..
నీ చెంతను వాలింది.. గిలిగింతలు కోరింది..

ఆశలే తెలుసుకో.. మనసులో నిలుపుకో॥
ఆశలే తెలుసుకో.. మనసులో నిలుపుకో॥

చిగురాకులలో ఒక చిలకమ్మా..

## చరణం 2:

కలల కలవరింతలో కనులు కథలు చెప్పాలి..
మాటరాని వేళలో మనసులొకటి కావాలి..
కలల కల్వరింతలో కనులు కథలు చెప్పాలి..
మాటరాని వేళలో మనసులొకటి కావాలి..

తోడు నీడగా నీ ఒడిలో కోటి కలలు పండని..
ప్రేమసీమకు ఈవేళ మేలుకొలుపు పాడని..

ఆశలే పొంగనీ.. బాసలే తీరనీ..
ఆశలే పొంగనీ.. బాసలే తీరనీ॥

చిగురాకులలో ఒక చిలకమ్మా..

**నీ చెంతను వాలింది.. గిలిగింతలు కోరింది..**

**ఆశలే తెలుసుకో.. మనసులో నిలుపుకో..**

**ఆశలే తెలుసుకో.. మనసులో నిలుపుకో..**